ప్రజాశక్తి

శుక్రవారం 7 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

రేషన్ మాఫియా అక్రమాలపై

విచారణ చేపట్టాలి

- సిట్ విచారణను వేగవంతం చేయాలి
- అసెంబ్లీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ మాఫియా అక్రమాలపై లోతుగా విచారణ చేయాలని, సిట్ విచారణను వేగవంతం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. గురువారం నాడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ మాఫియా అక్రమాలపై ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని మాఫియా అడ్డంగా దోచుకుందన్నారు. 50 లక్షల టన్నుల బియ్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసిన గత ప్రభుత్వం 30 లక్షల టన్నుల బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సిఐ గోడౌన్లలో నిల్వ చేసిందన్నారు. ఇందుకు సంబంధించిన లెక్కలు ఏమీ లేవన్నారు. ఫుడ్ కార్పొరేషన్ గోదాములలో బస్తాకు రూ.5 అద్దె కట్టారని, ప్రైవేట్ గోదాములలో రూ.4.25 చెల్లించారని, 75 పైసలు మిగులుతుందని అప్పటి పాలకులు చెప్పారన్నారు. ప్రైవేట్ గోదాములలో ఉన్న రేషన్ బియ్యాన్ని మాఫియా అడ్డగోలుగా దోచుకుందన్నారు. కాకినాడ పోర్టులో 40 వేల బస్తాలు, మచిలీపట్నం పోర్టులో 4840 టన్నుల పిడిఎస్ బియ్యం, కర్నూలు, అంబేద్కర్ కోనసీమ జిల్లా, బాపట్ల ఎన్టీఆర్ జిల్లాల్లో లారీల కొద్దీ బియ్యం మాయమయ్యాయన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ▶ 2లో

వైసిపి హయాంలో రూ.5 లక్షలు.!

'కూటమి' పాలనలో రూ.25 లక్షలు.!

- 'రేషన్' దందాలో ముఖ్య నేతల నెలవారీ మామూళ్ల పరిస్థితి ఇదీ..
- 'అధికారం' అండగా బియ్యం అక్రమ రవాణా
- నెలవారీ ఆదాయాలపైనే దృష్టి పెట్టిన ప్రజాప్రతినిధులు
- 'రేషన్' అవినీతిలో అందరూ భాగస్వాములే..

చీరాల ప్రాంతానికి చెందిన రేషన్ బియ్యాన్ని ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు వద్ద పట్టుకున్న విజిలెన్స్ అధికారులు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కొత్త పోకడలు పోతోంది. గత ప్రభుత్వ హయాంలోనూ రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలు జరుపుకునే వారు అప్పటి నియోజకవర్గ వైసిపి నేతకు తాము జరిపే రేషన్ బియ్యం అక్రమ దందా అనుమతుల కోసం నెలకు రూ.5 లక్షలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా అధికారంలోకి వచ్చిన టిడిపి ముఖ్య నేతకు నెలకు రూ.6 లక్షలు ఇచ్చేలా ఒప్పదం కుదుర్చుకున్నారు. అయితే నెల కాక ముందే సదరు ప్రజాప్రతినిధికి చెందిన కుటుంబసభ్యుడు ఈ మొత్తంతో దందా కుదరదు అని చెప్పడంతో రూ.8 లక్షలకు ఒప్పందం కుదిరింది. మరుసటి నెలతోనే ఒంగోలు నుంచి రేషన్ దందాలో ఆరితేరిన ఒకరు నెలకు రూ.11 లక్షలు ఇస్తామని చెప్పడంతో వారికే బియ్యం అక్రమ వ్యాపారం కట్టబెట్టారు. ఇలా ఐదు నెలలు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జరిగింది. అయితే గతంలో సస్పెండ్ అయ్యి... అన్ని రకాల దందాలను పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారి సహకారంతో నర్సరావుపేట నుంచి మరొక బియ్యం వ్యాపారి రేషన్ దందా చేసేందుకు వచ్చారు. తాను నెలకు రూ 20 లక్షలు ఇస్తానంటూ ఒప్పందం చేసుకున్నాడు. మధ్యవర్తిగా సస్పెండ్ అయిన పోలీసుకు నెలకు మరో రూ.2 లక్షలు ఇచ్చేలా అంగీకారం కుదిరింది. నగదు కూడా చేతులు మారాయి. సదరు వ్యక్తి వ్యాపారం మొదలుపెట్టే లోపే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రేషన్ దందాలో ఆరితేరిన బృంద సభ్యులు ఇక్కడ వాలిపోయారు. మరెవరూ తమతో పోటీ వచ్చే అవకాశం లేకుండా బెస్ట్ డీల్ కుదుర్చుకున్నారు. నెలకు రూ.25 లక్షలు ముఖ్య నేతకు ఇచ్చేలా వారి పిఎలకు నెలకు రూ.2 లక్షలు ఇచ్చేలా సరికొత్త ఒప్పందం కుదుర్చుకున్నారు. రెండు నెలల అడ్వాన్స్‌ల చెల్లింపులు కూడా జరిపారు. రెవెన్యూ, పోలీస్, విజిలెన్స్ అధికారులతో పాటు మీడియాకు కూడా మామూళ్లు ముట్టజెప్పారు. జిల్లాలోని నియోజకవర్గాల నుంచి తాము సేకరించిన రేషన్ బియ్యం తరలింపులకు ఎలాంటి అడ్డంకులూ లేకుండా జిల్లాల వారీగా కూటమి కట్టారు. గతంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం లోడ్‌లు కాకినాడ పోర్టుకు తరలివెళ్లేవి. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మూడు నెలల క్రితం సదరు పోర్టు వద్ద హడావుడి చెయ్యడంతో రేషన్ అక్రమార్కులు రూట్ మార్చి ఇటు గుజరాత్ పోర్టుకు, అటు చెన్నై పోర్టుకు రేషన్ బియ్యం తరలిస్తున్నారు. ప్రతి నెలా తాము సేకరించిన రేషన్ బియ్యం అక్రమ తరలింపు కోసం నియోజకర్గానికి సరాసరిన ▶ 2లో

సిఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

పరిశీలించిన మంత్రి స్వామి, కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం పట్టణానికి ఈ నెల 8న రానున్నారు. సిఎం చంద్రబాబు పర్యటన షెడ్యూలు అధికారికంగా గురువారం విడుదలైంది. 8న ఉదయం 10:45 నుండి సాయంత్రం 5.27 వరకు మార్కాపురంలో చంద్రబాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సమయం కేటాయించనున్నారు. అందులో 45 నిమిషాల పాటు భోజన విరామ సమయం ఉండనుంది. ఆ తరువాత సమీపంలోని శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవస్థానం సందర్శన అనంతరం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5.27 గంటల సమయంలో పర్యటన ముగించుకొని హెలికాప్టర్‌లో ఉండవల్లిలోని నివాసానికి చంద్రబాబు చేరుకోనున్నారు.

ఆంక్షల నడుమ సిఎం పర్యటన.!

సిఎం చంద్రబాబు పర్యటన పూర్తిగా ఆంక్షల నడుమ జరుగుతుందని తెలిసింది.

సిఎం పర్యటన ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో మహిళలను స్వల్ప సంఖ్యలో తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలిసింది. మూడు లేదా నాలుగు వేల మంది మహిళలతో కార్యక్రమం ముగించాలనే దిశగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మార్కాపురం ప్రాంత సమస్యలు విన్నవించుకునే అవకాశం కూడా ప్రజా సంఘాలకు, వివిధ రాజకీయ పార్టీలకు అవకాశం ఇవ్వట్లేదని తెలిసింది. గత ఎన్నికల్లో మార్కాపురంపై చంద్రబాబు హామీలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టు, మార్కాపరం ప్రత్యేక జిల్లా కీలకంగా ఉన్నాయి. ఈ రెండింటిపై ఇక్కడి ప్రజలు సిఎం చంద్రబాబుపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కూడా వెలిగొండ, మార్కాపురం జిల్లా అంశాలపై ▶ 2లో

సిఎం పర్యటన ఏర్పాట్లపై కందులతో మాట్లాడుతున్నఎస్పీ దామోదర్

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

బ్యాంకు ఉద్యోగుల సమ్మె సైరన్

నేడు బ్యాంకు కార్యాలయాల వద్ద నిరసన

▶ మెయిన్ 6లో

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్

ఉపాస్ హాస్పిటల్స్ రెండవ శాఖ ప్రారంభం

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్

పేద మరియు మధ్య తరగతి ప్రజలకు మన ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నుండి డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభం

డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ – పేదలందరికి ఆధునిక వైద్యం

అత్యుత్తమ వైద్య సేవలు

- కార్డియాలజీ
- ఆర్థోపెడిక్స్
- జనరల్ సర్జరీ
- న్యూరాలజీ
- న్యూరో సర్జరీ
- నెఫ్రాలజీ
- అనస్థీషియా
- పీడియాట్రిక్ సర్జరీ
- పీడియాట్రిక్స్
- పాలీ ట్రామా
- కార్డియో థొరాసిక్ సర్జరీ
- జెనిటో యూరినరీ సర్జరీ
- ENT (ఈ ఎన్ టీ)

24/7 అత్యవసర వైద్య సేవలు

మరింత సమాచారం కొరకు సంప్రదించండి: 7207950541 | 7207950542 | 7207950543

ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

నియర్ బచ్చల బాలయ్య కళ్యాణ మండపం, రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 523001

ప్రణాళికతో చదివితే మంచి మార్కులు

ప్రజాశక్తి-శింగరాయకొండ



మాట్లాడుతున్న డాక్టర్ హరిబాబు

పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి మార్కులు సాధించాలని ప్రముఖ వైద్యులు, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు అన్నారు. గురువారం శింగరాయకొండ మండలం పాకల హై స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కోటపాటి నారాయణ, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి బల్లేల వెంకట కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి.వి.యస్. ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శారీరక వ్యాయామం అవసరం

ఏకేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రతి వ్యక్తికి శారీరక వ్యాయామం అవసరమని, వ్యాయామం శారీరక ధృఢత్వాన్ని పెంచడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంచుతుందని ఏకేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. గురువారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ యోగా ద్వారా రోగాలబారిన పడకుండా ఉండొచ్చన్నారు. నగరంలోని ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించడం ద్వారా సుఖవంతమైన జీవితం పొందవచ్చునని అన్నారు. ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సహాయ ఆచార్యుడు అడపాల వెంకటేశ్వర్లు మాట్లాడారు.

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, K. ARUNA (Existing Name as per Records) is legally wedded Spouse No.18001357X, Rank Nk, Name **KUKKA MALLIKARJUNUDU,** Residing at Village-Edavalli, Post-Edavalli, Mandal-Racherla, District-Prakasam-523356, Andhra Pradesh State. That, I have changed my name from **"K. ARUNA" to "KUKKA ARUNA"** due to variation of name in the Civil Documents such as my Aadhar Card and my Date of Birth from **20.06.1993 to 20.06.1994 Vide affidavit dated.03.03.2025**

సిఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు.!

(మొదటిపేజీ తరువాయి)

పట్టు సాధించాలనే ప్రయత్నంలో ఉన్నా... సిఎం చంద్రబాబు ఆ దిశగా ఆ హామీల అమలు ఇప్పటికిప్పుడు ప్రకటిస్తారనే ఆశలు లేవని తెలుస్తోంది. సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు సందర్శన ఉండాలనేది ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆకాంక్ష. కానీ సిఎం షెడ్యూలులో వెలిగొండ పర్యటన రద్దు కావడం జరిగింది. కేవలం మహిళా దినోత్సవం తప్ప... ప్రజా ప్రయోజనాలకు అనుకూలమైన ఏ అంశమూ లేకపోవడం గమనార్హం. ఈ పర్యటన షెడ్యూలు బట్టి చూస్తే పూర్తి ఆంక్షల నడుమ సిఎం పర్యటన సాగనుందని, సమస్యల పరిష్కారం కోసం వినతులకు పెద్దగా అవకాశం ఉండకపోవచ్చని తెలుస్తోంది.

సిఎం చంద్రబాబు పర్యటన కోసం మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుపాడు రోడ్డులోని శ్రీసాయి బాలాజీ హైస్కూల్ వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభా వేదిక నిర్మాణం జరుగుతోంది. అదే ప్రాంతంలో హెలీప్యాడ్ తయారైంది. సిఎం పర్యటన ఏర్పాట్లతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పి దామోదర్, ఇతర జిల్లాస్థాయి అధికారులు ఇక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

వైసిపి హయాంలో రూ.5 లక్షలు.!

కూటమి పాలనలో రూ.25 లక్షలు.!

(మొదటిపేజీ తరువాయి)

రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల మేర మామూళ్ల కోసం ఖర్చు చేస్తున్నారంటే ఈ వ్యాపారం ద్వారా నెల ఆదాయం ఎంత మేరకు వస్తుందో అర్థం చేసుకోవచ్చు.

కూటమి ప్రభుత్వంలో కొత్తగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయిన వారు ఎలాంటి సంకోచం లేకుండా రేషన్ బియ్యం దందాకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు నేరుగా అక్రమార్కులతో డీల్ కుదుర్చుకుంటుండగా.. మరికొందరు తమ కుటుంబసభ్యుల ద్వారా లేదా తమ పిఎల ద్వారా డీల్ కుదుర్చుకుంటున్నారు. రేషన్ బియ్యం దందాకు సహకరించడం, ఇసుక అక్రమ అమ్మకాల ద్వారా ప్రతినెలా క్రమం తప్పకుండా వచ్చే లక్షల రూపాయల ఆదాయాన్ని సదరు నేతలు వదులుకునేందుకు ఇష్టపడటం లేదు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆ దొంగ వ్యవహారాల్లో ఉన్న వారు అత్యధికంగా అధికార పార్టీలో చేరారు. వారు నియోజకవర్గాల్లో ఏ మార్గాల్లో ఎలా సంపాదించుకోవాలో నేతలకు చెబుతున్నారు. ఇలా స్వామి కార్యం, స్వకార్యం పూర్తి చేసుకుంటున్నారు. పేకాట క్లబ్‌లు, జూదం ద్వారా కూడా నెల మామూళ్లు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇవి కూడా ఇప్పుడిప్పుడే నియోజకవర్గాల్లో మొదలయ్యాయి. ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడం.. వారు అడిగినంత నగదు ముట్టజెప్పడం.. ఈ తరువాత అధికారులతో మామూళ్లు మాట్లాడుకొని అక్రమ వ్యవహారాలకు శ్రీకారం చుట్టడం సాధారణ విషయమైపోయింది.

అప్పుడప్పుడూ దాడులు..

జిల్లాలో అధికారం అండగా యథేశ్చగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అప్పుడప్పుడూ పోలీస్, విజిలెన్స్ అధికారులు దాడులు చేసి.. రేషన్ బియ్యం పట్టుకుంటున్నారు ఈ దందాలో ఏ నెల లెక్క ఆ నెలదే. మామూళ్లు ఇవ్వకుండా రేషన్ బియ్యం అక్రమ దందా చేస్తే వారికి పోటీగా వ్యాపారం చేస్తున్న వారు ఇస్తున్న సమాచారంతో అధికారులు దాడులు చేయడం, బియ్యం లారీలను పట్టుకోవడం జరుగుతోంది.

రేషన్ మాఫియా అక్రమాలపై విచారణ చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ మాఫియా అక్రమాలకు అడ్డుకట్ట వేసిందన్నారు. ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో 1320 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు. మంత్రులు వస్తున్నారనే సమాచారంతో అధికారులు సైతం రాకుండా గైర్హాజరయ్యారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రేషన్ పంపిణీలో పొరపాట్లను సీరియస్‌గా తీసుకొని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ అక్రమాలపై ఏర్పాటు చేసిన సిట్ విచారణను వేగవంతం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రభుత్వాన్ని కోరారు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 5/2024

Beteveen:-

ముప్వల ధనలక్ష్మి ...... వాది

మరియు

ముప్వల సుబ్రమణ్యం .....ప్రతివాది

To

ముప్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు, డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది:13-03-2025న ఉదయం 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 13-03-2025

ఇట్లు

రావి సత్యనారాయణ

రావి శ్రీనివాసరావు

CH. శ్రీరమణి

న్యాయవాదులు, పర్చూరు

ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఈ.ఎ. నెం. 24/25 ఇన్ ఇ.పి. నెం. 22/2016 ఇన్ ఓ.యస్.నెం. 15/2014

బిట్వీన్

కొండ్రకుంట వెంకట చలపతిరావు (డైడ్) మరియు ఇతరులు. .... డిహెచ్‌ఆర్స్

వర్సెస్

పిల్లి బాబురావు .... జెడిఆర్

టు :

పిల్లి బాబురావు, తండ్రి ఫిలిప్స్, పోతర్లంక గ్రామం, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో ఈ.ఏ నెం. 24/25లో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 21-3-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 21-3-2025

ఇట్లు

మాదినేని రామ్‌ప్రసాద్,

డిహెచ్‌ఆర్ తరఫు న్యాయవాది.

సెల్ : **9246469955**

మహారాజశ్రీ DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO 91/2024

CCKR. Chits &Finance (P) LTD.... ONGOLE

(వాది తరపున Asst Manager, Y Ramana Reddy) .....వాది.

వర్సెస్

Daggumati Ankisetty & 3 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To

Opp :1) Daggumati Anki setty S/O venkateswarlu,S.G. Teacher, M.P.U.P school,vagumadugu (po&V) k.k mitta (MD)Prakasam District.

Opp : 4) Chirala Padmavati W/O Upputuri Janardhan Rao S.G.Teacher,M.P.P. school, Jamukuladinna (P&V) Darsi (MD), Prakasam District

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నో టీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 25-03-2025 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 25.03.2025

Order by

DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

బహిరంగ పత్రిక ప్రకటన

నా క్లయింట్ అయిన ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, మరియు టౌన్ నివాసి గుంట పోలయ్య తండ్రి నాగయ్య వారి నుండి అనుమతి పొంది ఈ క్రింది విధముగా బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింట్ లోగా తే:13-09-2012 దిన షేక్ సుభాన్ సాహెబ్ గారి ద్వారా జి.పి. ఏ కం సేల్ అగ్రిమెంటు దస్తావేజు పొందిన ఏజెంట్ పానెం వలి వగైరాల ద్వారా దరిశి స.రివారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.3799/2012రుగా విక్రయ దస్తావేజు పొందిన రీత్యా హక్కు కలిగినటువంటి దరిశి గ్రామ సర్వే నెం 156/3రులో య 0-4.337 సెంట్లు ఖాళీ స్థలమును కొనుగోలు చేసినటువంటి ఒరిజినల్ దస్తావేజు నేను తేది 03.03.2025 న పొదిలి నుండి దరిశి బస్సు ప్రయాణంలో సదరు దస్తావేజు కలిగిన బ్యాగ్ పోయినది. ఇది ఎవరికైనా దొరికిన వెంటనే ఈ క్రింది అడ్రస్ వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాము.

స్థలం: దరిశి

తేదీ: 05.03.2025

ఇట్లు

యం.రాజశేఖర్ రెడ్డి

అడ్వకేట్, దరిశి

సెల్ : **9666638116**

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, MARKAPUR.

I.P. No. 60/2024

Polepalli Venkata Rama Kishore .... Petitioner

Vs

Itha Sreenivasulu and another ...... Respondents

To

R1), Itha Sreenivasulu alias Venkata Sreenivasulu, S/o Veerisetty, aged 38 years, hindu, business, D.No. 7-662-H-13, Sreenivas Hall back side, Markapur-523316, Prakasam Dt.

Please take insolvelcy petition notice in the above I.P. for R1 appearance before the senior civil judge court markapur on 25-03-2025 at 10:00 A.M. for your objections if any in person or by an advocate in the above said court without fail on that date. In case of your absence on the above said date before the above said Hon'ble court the matter will be decided in your absence as for rules in force.

// By Order of the Court //

T.Siva Prasad, Bsc, LLb,

Advocate for Petitioner,

Gandhi bazaar, Markapur.

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి - కమ్ - ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

ఎ.ఆర్.బి. ఇ.పి.నెం. 23/2023

ఇన్

ఎ.ఓ.పి.నెం.1317/2013

మధ్యలో :

మెసర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.,రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఆథరైజ్‌డ్ పర్సన్, యల్.వి.శ్రీనివాసరావు ...డి.హెచ్.ఆర్

మరియు

భుక్యా టౌర్యా నాయక్, వగైరాలు ...జె.డి.ఆర్స్

టు :-

భుక్యా శ్రీను నాయక్, **(2వ జె.డి.ఆర్)** తండ్రి రామమూర్తి నాయక్, నివాసం - డోరు నెం.6-156, మద్ది సీతాదేవి స్ట్రీట్, మార్టూరు గ్రామం & పోస్టు, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు ఇ.పి.లో 2వ జె.డి.ఆర్. అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా రూలు 22 నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు రూలు22 నోటీసులు జారీచేయు నిమిత్తము తేది : 20-03-2025న వాయిదా వేసి, సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 20-03-2025.

ఇట్లు

గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,

యం.ప్రమోద్,

జె.అనిల్ కుమార్

వాది తరఫున న్యాయవాదులు

ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.T.C No: 1/2005

Between:

గండవరపు రమేష్ బాబు .... పిటిషనరు

Vs

గండవరపు అన్నపూర్ణమ్మ (డైడ్) వగైరా .... రెస్పాండెంట్స్

To

R5) గండవరపు ఆంజనేయులు S/o లేటు రామయ్య R/o సోమవరప్పాడు గ్రామం, H/o మేదరమెట్ల, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి.

R7) గండవరపు వెంకటేశ్వర్లు S/o లేటు రామయ్య, R/o సోమవరప్పాడు గ్రామం, H/o మేదరమెట్ల, కొరిశపాడు మండలం, అద్దంకి డిఎంసి, బాపట్ల జిల్లా.

R8) గండవరపు సత్య వరప్రసాదు S/o లేటు రామయ్య,R/o సోమవరప్పాడు గ్రామం, H/o మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి

R10) రావూరి భారతి W/o సీతారామ శర్మ, లెక్చరర్, R/o బైపాస్ రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా, ఒంగోలు డి ఎం సి.

R12) ఓరుగంటి సులోచన w/o జ్ఞాన ప్రకాష్, R/o Door No: 403, సోమవరప్పాడు గ్రామం,H/o మేదరమెట్ల, కొరిశపాడు మండలం బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి

పై నంబర్ A.T.Cలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి జారీ కాబడి ఉండలేదు. కావున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం A.T.C నోటీసును ఈ పేపర్ ప్రకటన ద్వారా జారీ చేయడమైనది. ఇందు నిమిత్తం మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తేది:13-03-2025న ఉదయం 10.30 గం.లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై A.T.C ని మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //

అద్దంకి: **పంచాగ్నుల రమేష్**

తేది : 06-03-2025 **పిటీషనరు తరుపు అడ్వకేట్**

అద్దంకి, బాపట్ల జిల్లా

సెల్ నెం : **99487 88290**

యానాదులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని బక్కిరెడ్డిపాలెంలో గిరిజనులైన యానాది మహిళలపై దాడి చేసి, దుర్భాషలాడిన అగ్రకుల మహిళలను వెంటనే అరెస్టు చేయాలని, యానాదులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడు తూ ఫిబ్రవరి 14వ తేదీన బకి రెడ్డిపాలెంలో యానాది కాల నీలో యానాది కులస్తులైన కొమరగిరి వెంకటేశ్వరమ్మ, చలంచర్ల దుర్గ, చేవూరి సుబ్బాయమ్మపై అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులైన మహిళలు కారంపొడి కళ్లల్లో చల్లి, కొట్టి దుర్భాషలాడారని పేర్కొన్నారు. కొట్టిన వారే బాధి తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. పోలీసులు యానాదులపై తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. తక్షణం బాధితులపై కేసులు ఎత్తివేయాలని, దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని ధర్నాలో నాయకులు డిమాండ్ చేశారు. బక్కిరెడ్డిపాలెంలో భయభ్రాంతులైన యానాది కుల స్తులకు పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్ ఎం ధర్మ ఎరుకల, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరం సత్యం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ తోరటి ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కోటి, దళిత మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు పాలడుగు విజయేంద్ర బహుజన్, ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, ఐపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ పాడిబండ్ల గంగయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఆరేటోటి రాంబాబు, కెవిపిఎస్ మండల కార్యదర్శి తొట్టెంపూడి రామారావు, పౌర హక్కుల జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు, జాతుల కవి పిన్నిక శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇస్సర్ల శంకర్, జంగాల కోటేశ్వరరావు, పోతురాజు, పిల్లి కోటేశ్వరరావు, రాజు, బాలరాజు, గుత్తి రాజు, శ్రీనివాసరావు, నారాయణ, అంజయ్య, యంగన్న, కిట్టు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా

డ్రోన్ బహూకరించటం అభినందనీయం

జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్

ఎస్పీకి డ్రోన్ అందజేస్తున్న రాంబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం, నేరాలు – ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కోసం జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన ఏలూరు రాంబాబు గురువారం ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్‌పికి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఎయిర్ 3 ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పి కతజ్ఞతలు తెలిపారు. డ్రోన్‌ను జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పి అందజేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు ఎస్‌పి తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్‌పి ఆర్. శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

19న దుకాణాలకు బహిరంగ వేలం

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానముకు చెందిన షాపులకు ఈనెల 19వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి దామా నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా ధరావతు చెల్లించవలెనన్నారు. హెచ్చు పాటదారుడు తన సొంతమునకు వినియోగించుకోవాలే తప్ప సబ్ లీజులు, ట్రాన్స్‌ఫర్లు చేయరాదన్నారు. ఒక సంవత్సరం కాలానికి మాత్రమే వేలం వేస్తారన్నారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, టీ, టిఫిన్, కూల్ డ్రింక్స్, తినుబండారాలు అమ్ముకునే హక్కు, పెండ్లి మండపము ఏర్పాటు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, ఐస్ క్రీమ్, సోడా అమ్ముకునే హక్కు, బొమ్మల అంగడి పెట్టుకునే వాటికి వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్‌కి కర్ర లోడ్ చేస్తున్న కూలీలు

యథేచ్ఛగా కలప దందా

చెట్లు నరికి ట్రాక్టర్లలో కర్ర తరలింపు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులో రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లను నరికి ట్రాక్టర్లలో కలపను తరలిస్తున్నారు. 2015లో ప్రభుత్వం పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా 15 వేలు మొక్కలని రోడ్డుకి ఇరువైపులా నాటారు. టంగుటూరుకు ఉత్తరం వైపున రైల్వే అండర్ పాస్ దగ్గర 4 నెలల నుంచి 73 చెట్లు వరకు నరికి పొగాకు బ్యారన్‌లకు కొట్టుకుపోతున్నారు. టంగుటూరు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ట్రాక్టర్‌కి కట్టెలు లోడు చేస్తుండగా కొంతమంది గ్రామస్తులు సచివాలయ కార్యదర్శి హరిబాబుకి తెలిపారు. కలప ఒక టన్ను రూ.6 వేలు పలుకుతోంది. ఒక ట్రాక్టర్‌కి 6 టన్నులు కలప లోడు అవుతుంది. రూ.36 వేలు కలప లోడుతో ఉన్న ట్రాక్టర్‌ని సచివాలయ కార్యదర్శి వదలి వేయడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వాధీనం చేసుకోవాల్సి ఉండగా ఉదాసీనంగా వదలి వేయడంలోని అంతర్యం ఏమిటని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా తరలిపోయిన కలపపై విచారణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలని ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీలు పేర్కొన్నారు. గురువారం వారు మండలంలోని పి నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండ్లమూడి ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

వృద్ధులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

వృద్ధుల పట్ల ఆప్యాయతతో మెలగాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వృద్ధుల పట్ల ప్రేమ, ఆప్యాయతతో మెలగాలని నిమ్స్ డాక్టరు జె.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కనపర్తిలో ప్రియదర్శిని మహిళామండలి వృద్ధాశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశ్రమంలో వృద్ధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి తాపానికి వాడవలసిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, చైతన్య ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

9న 4వ తరగతి

ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎలక్షన్ ఈనెల తొమ్మిదో తేదీన జరుగుతున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వై.పోలయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన కందుకూరు, కొండపి, ఉలవపాడు సమితికి సంబంధించి ఎన్నిక శింగరాయకొండలోని కార్యాలయంలో జరుగుతుందని ఈ ఎలక్షన్‌ను ఉద్యోగులు విజయవంతం చేయాలని ఆయన ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలోని ఇస్లాంపేట, పోస్ట్ ఆఫీస్ బజార్, మసీద్ బజార్, రిక్షాల బజార్, కబేలా బజార్ తదితర ప్రాంతాలలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెన్నిపాడులో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై సత్యవతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 115 సంవత్సరాల క్రితం శ్రామిక మహిళ కార్మిక వర్గం పోరాడి తమ హక్కులు సాధించుకున్న రోజు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

గాయపడిన చిన్న కాశిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

గుర్తు తెలియని కారు ఢీకొన్న ప్రమాదంలో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి కంది చిన్న కాశిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మార్కాపురం పట్టణ పరిధిలోని పలకల పారిశ్రామికవాడలో జాతీయ హదారి 565పై గురువారం జరిగింది. కంది చిన్న కాశిరెడ్డి స్వగ్రామమైన రాయవరం నుంచి మార్కాపురం పట్టణానికి బైక్‌పై వస్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని కారు ఢీకొంది. స్థానికులు క్షతగాత్రుడిని 108లో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. మార్కాపురం పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తగలబడుతున్న కందికర్ర

కందికర్ర వాములు దగ్ధం

ఐదు లక్షల మేర పంట నష్టం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడు ఈత చెట్ల వాగు సమీపంలోని పొలాలలో గురువారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పొలాల్లో ఆరబెట్టిన కందికర్ర వాములు దగ్ధమయ్యాయి. 50 ఎకరాలకు పైగా పశువులను మేపే బీడులలోని పశుగ్రాసం కాలిపోయింది. వ్యవసాయ మోటార్ల వద్ద పైపులు, సర్వీస్ తీగలు కాలి బూడిద అయ్యాయి. దీంతో రైతులకు లక్షల్లో నష్టం వాటిల్లింది. దూర ప్రాంతాల నుంచి తగలబడుకుంటూ వచ్చిన మంటలు పక్కనే మరికొందరు రైతులకు చెందిన పందిళ్లలోని పొగాకు చెక్కులు, ధాన్యం కుప్పల వద్దకు రావడంతో స్థానికులు, రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అదే సమయంలో విపరీతమైన గాలులు వీయడంతో మంటలు చెలరేగాయి. సమీపంలోని రైతులు, విషయం తెలిసిన స్థానికులు నీటి ట్యాంకర్లతో వచ్చి మంటలను కొంతమేర అదుపు చేసి రైతులకు భారీ నష్టం వాటిల్లకుండా కాపాడారు. అనంతరం కంభం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి సుమారు 10 లక్షల విలువైన ధాన్యం ప్రమాదం నుంచి కాపాడగలిగారు.

డీజిల్ దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-మదిపాడు

డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన మండల పరిధిలోని జాతీయ రహదారిపై సీతారాంపురం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై శివరామయ్య వివరాల ప్రకారం... బొల్లాపల్లి మండలం వెలటూరు గ్రామం నెహ్రు నగర్ తండాకు చెందిన మేరాజ్యోతి ప్రేమ్ కుమార్, మేరాజ్యోతి కళ్యాణ్ నాయక్, అమర్ లింగేశ్వరరావులు వ్యసనాలకు బానిసలై ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో సీతారాంపురం సమీపంలో డీజిల్ దొంగతనానికి పాల్పడుతుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

మనం నివసించే పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో రామాంజనేయులు విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు మండలంలోని కె.ఉప్పలపాడు జడ్‌పిహెచ్ స్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకర చెత్త గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుసన్న కుమార్, గుండపనేని రామార్తినాయుడు పాల్గొన్నారు.

రైతుల రుణాలు రద్దు చేయాలి

తహశీల్దారు కు రైతు సంఘం మండల కమిటీ వినతి

ప్రజాశక్తి- ఇంకొల్లు

రైతులు నష్టాల నుంచి గట్టెక్కాలంటే స్వామినాథన్ కమిషన్ అమలు చేసి, రుణాలు రద్దు చేయాలని రైతు సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. రైతుల రుణాలు రద్దు చేయాలని కోరుతూ తహశీల్దారు రాధాకృష్ణకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకోటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడేళ్లుగా రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. తెగుళ్ళు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా మిరప రైతులు తీవ్రంగా నష్టపోయిటనట్లు తెలిపారు. ఈ ఏడాది రైతులు నల్లబర్లీ పొగాకు అధిక విస్తీర్ణంలో సాగు చేసినట్లు తెలిపారు. అయితే నల్లబర్లీ పొగాకు కంపెనీలు, వ్యాపారులు కొనుగోలు చేయలేదని తెలిపారు. దీంతో ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. పెరిగిన పెట్టుబడులతో పాటు కూలి ధరలు కూడా అధికమైనట్లు తెలిపారు. కొట్టుడుకు వచ్చిన పొగాకు పొలంలోనే గుల్ల భారీ పోయిందన్నారు. తెల్లబర్లీ పొగాకును వ్యాపారులు, కంపెనీలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే దిగుబడి ఆశించిన స్థాయిలో లేక పెట్టుబడులు మాత్రమే వచ్చే పరిస్థితి ఉందన్నారు. శనగలకు ధరలు లేక రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులు, కౌలు గట్టెక్కి భవిష్యత్తులో వ్యవసాయం చేయాలంటే వారి రుణాలు రద్దు చేసి ఆదుకోవడం ఒక్కటే మార్గమని తెలిపారు. బర్లీ పొగాకు పొగాకు బోర్డు పరిధిలో చేరి ప్రభుత్వమే పొగాకును కొనుగోలు చేయించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ఆదెయ్య, మాదాల అంజయ్య, కొల్లూరి హనుమంతురావు, బొగ్గవరపు శంకరరావు, బండి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పందిళ్లపల్లిలో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి వేటపాలెం

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పంచాయతీ సెక్రటరీ తాటి మాల్యాద్రిరావు తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లిలో గురువారం ప్రత్యేక పారిశుధ్య కారక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్యాద్రిరావు మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్లపై, మురుగు కాలువలలో వేసే అలవాటును మానుకోవాలని హితవు పలికారు. కుళ్లిపోయే స్వభావం కలిగిన దానిని తడి చెత్త అని, ఎప్పటికీ కుళ్ళిపోని వాటిని పొడి చెత్త అని అంటారని తెలిపారు. తడి పొడి, చెత్తలను ప్రతిరోజు ఇళ్ల వద్దకు వచ్చే హరిత రాయబారులకు వేర్వేరుగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చెన్నయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు, డిజిటల్ అసిస్టెంట్ రాజశేఖర్, హార్టికల్చర్ అసిస్టెంట్ రాజేష్, వెటర్నరీ అసిస్టెంట్ తిరుపతమ్మ, మహిళా పోలీస్ నీలిమ, ఎఎన్ఎం శ్రీలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హబీబ్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న అధకారులు

ఫార్మా రీసెర్చ్‌లో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి వేటపాలెం

ఫార్మసీ విద్యార్థులు ఫార్మ రీసెర్చ్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నట్లు ఇజాన్ సుపర్ స్పెషాలిటీ హాస్పటల్ సిఇఒ డాక్టర్ ఎస్.కొండలరావు తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో బిఫార్మసీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కళాశాల ప్రిన్సిపల్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఫార్మ రీసెర్చిలో అత్యధిక అవకాశాలు ఉన్నాయన్నారు. మాలిక్యులర్ బయాలజిపై విద్యార్థులు దష్టి సారిస్తే ఉన్నత ఉద్యోగాలు అత్యంత ఎక్కువ ప్యాకేజిలతో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో హెల్త్ కేర్ ఇండస్ట్రిలో ఫార్మసీ 3వ స్థానంలో ఉందన్నారు. భారత దేశంలో 10 లక్షలకు పైగా ఫార్మసిస్టులు తమసేవలను అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగాగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమములో అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ సి. సుబ్బారావు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితనేలే పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - వేటపాలెం

నేషనల్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ వైద్యుడు డాక్టర్ రమణ పాదాలు వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్యశాలను సందర్శించారు. కిషోర్ బాల బాలికలలో టీబీ వ్యాధి సంక్రమణ, ఆర్‌బిఎస్‌కె రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం, ఆర్‌కెఎస్‌కె రాష్ట్రీయ కిషోర్ స్వస్థ కార్యక్రమాల ద్వారా క్షయ వ్యాధి నివారణకు చేపడుతున్న చర్యలు, పనితీరును పరిశీలించారు ముఖ్యంగా 10 నుంచి 19 సంవత్సరంలోపు బాలబాలికలలో క్షయ వ్యాధివల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనతరం వేటపాలెం -2 సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత బాలికల పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు సమక్షంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు అనంతరం క్షయ వ్యాధి సోకి నయమైన వ్యక్తులు, ప్రస్తుతం వ్యాధికి గురై మందులు వినిగియోగిస్తున్న వారితో ముఖాముఖి మాట్లాడి అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్ర పరిధిలోని 13 మంది వ్యాధిగ్రస్తుల కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టిబి, లెప్రసీ, ఎయిడ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ మహమ్మద్ సాదిక్, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య ఎన్‌హెచ్‌ఎం, డిపిఎంయు ప్రేమ పావని, 104 నోడల్ ఆఫీసర్ డాక్టర్ బ్రహ్మం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి వైష్ణవి, సిహెచ్‌ఒ గురవమ్మ, సూపర్‌వైజర్ సుధాకర్, మార్తమ్మ, సిహెచ్‌ఒలు ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

రవాణా కార్మికుల శ్రమను గుర్తించాలి

సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్

ప్రజాశక్తి- అద్దంకి

రవాణా కార్మికుల శ్రమను ప్రభుత్వం, ప్రజలు గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్ తెలిపారు. అద్దంకిలోని అంబేద్కర్ భవనంలో ఫ్రెండ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ శాఖ) ఆధ్వర్యంలో మోటార్ వాహనాల సవరణ చట్టం, రవాణా రంగంపై భారాలు అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కె. బాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మజుందర్ మాట్లాడుతూ జాతీయ స్థూల ఉత్పత్తిలో దేశవ్యాప్తంగా ట్రాన్స్‌ఫోర్ట్ రంగం నుంచి వివిధ రూపాలలో రూ.10 శాతం ఆదాయం సమకూరుతున్నట్లు తెలిపారు. ఇందులో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులు శ్రమ ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, ప్రజలు గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మోటారు వాహన రవాణా రంగంలో చట్ట సవరణ చేయటం వల్ల ఆటో రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఆటో కార్మికులపై నుంచి అపరాధ రుసుం భారం పడుతుందన్నారు. గతంలో రూ.500 ఉన్న అపరాధ రుసుమును రూ.5 వేలకు పెంచినట్లు తెలిపారు. ఈ చట్టంలో తీవ్రమైన శిక్షలు కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ చట్టం ఈనెల 1 నుంచి అమలులో ఉంటుందన్నారు. చదువుకున్న యువత ఉద్యోగ అవకాశాలు లేక స్వయ ఉపాధి పొందుతున్న ఆటోరంగం పైన తీవ్రమైన నష్టం పడుతుందన్నారు. వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అద్దంకిలో ప్రత్యేక ఆటో స్టాండ్ లేకపోవడం వల్ల ప్రధాన రహదారులపై ఆటోలు ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు ఆటో వర్కర్స్ యూనియన్ అద్దంకి కార్యదర్శి క్రాంతి కుమార్, గణేషు, రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్. మజుందర్

ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించేందుకు పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పర్యవేక్షణలో షాపులపై దాడులు నిర్వహించి టన్నుల కొద్ది ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని వ్యాపారస్తులకు. గతంలో హెచ్చరికలు చేసినప్పటికీ వ్యాపారులు పట్టించుకోక పోవడంతోనే ఈ చర్యలకు పూనుకోవాల్సి వచ్చిందని కమిషనర్ రఘునాథ రెడ్డి తెలిపారు.. రథం బజార్, జిబిసి రోడ్డు, వ్యవసాయ కళాశాల రోడ్డులోని పలు షాపులను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిపెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకొని మునిసిపల్ ట్రాక్టర్ల ద్వారా తరలించారు.ఈ తనిఖీల్లో మున్సిపల్ డిఇ అశోక్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణ, శ్రీనివాసరావు, ఆర్‌ఒ జబ్బార్, ఆర్‌ఐ ఇమామ్ పాల్గొన్నారు.

9న గంగవరంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి- ఇంకొల్లు

ఇంకొల్లులోని మంచాల వెంకటరామయ్య, రంగమ్మ విద్యా వైజ్ఞానిక కళ్యాణ మండపంలో ఈనెల 9న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గంగవరం ఆరోగ్య మరియు సంక్షేమ వేదిక క్యాంపు కన్వీనర్ కరి బాలచంద్రం తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.బోడెంపూడి రాధాకష్ణమూర్తి స్మారకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ మంచాల రమేష్ కుమార్, డాక్టర్ ఎ. సాంబయ్య వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. థైరాయిడ్ ఉన్నవారికి మందులు అందజేస్తారని తెలిపారు. ఇంకొల్లు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం 944 073 9073 సెల్ నంబరును సంప్రదించాలన్నారు.

పరీక్షా కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి - నిజాంపట్నం

పదో తరగతి పరీక్షల కోసం స్థానిక గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని బాపట్ల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె. సురేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన బెంచీలు, వసతులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. నిజాంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 210 మంది, అడవుల దీవిలో 180 మంది, ముత్తుపల్లిలో 135 మంది, బీసీ గురుకుల పాఠశాలలో 152 మంది కలిపి మొత్తం 677 మంది విద్యార్థులు ఈనెల 17 నుంచి నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం ఎంఇఒలు ఆర్.శోభ చంద్, జి. శేషు గోపాలం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వేటపాలెం : వేటపాలెంలోని బండ్ల బాపనయ్య హిందూ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బాపట్ల అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. .పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యమ్రంలో వేటపాలెం ఎస్‌ఐ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- భట్టిప్రోలు : భట్టిప్రోలు మండలం, కొనేటిపురం గ్రామానికి చెందిన జంపని శ్రీనివాసరావు, ఆళ్ళమూడి గ్రామానికి చెందిన రాజులపటి నాంచారయ్య, ఐలవరం గ్రామానికి చెందిన బట్టు కమల అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తమ రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపారు. దీంతో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి జంపని శ్రీనివాసరావుకు రూ.1,02,400, రాజులపటి నాంచారయ్య కు రూ.52,682, బట్టు కమల కి రూ.23,920 కలిపి మొత్తం రూ.1,79,002 మంజూరయ్యాయి. బాధితుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా గురువారం చెక్కులు అందజేశారు.

సామగ్రి అందజేస్తున్న సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు చెప్పారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని పంచాయతీ కార్యాలయంలో గురువారం పారిశుధ్య కార్మికులకు సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ నూరుల్లా, వార్డు సభ్యులు నూనె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నూకసాని బాలాజీ

ఎస్‌టియు నేత శ్రీనుకు మాతృ వియోగం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్, మాజీ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు తల్లి దాసరి సుబ్బరావమ్మ (95) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏపీ టూరిజం చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ గురువారం సుబ్బరావమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాసరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ నూకసాని సుబ్బారావు, జనసేన మండల అధ్యక్షులు అయినా బత్తిన రాజేష్, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు సిహెచ్ ఆదినారాయణ, నూకసాని వెంకటేశ్వర్లు, కీర్తి శ్రీనివాసరావు, పాశం శ్రీనివాసరావు, కిచ్చేంశెట్టి బసవయ్య తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న జనసేన నాయకులు

జగన్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను జనసేన కార్యకర్తలు దహనం చేశారు. గురువారం స్థానిక జనసేన కార్యాలయం సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జనసేన కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ బాబు, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు, వల్లపు శివప్రసాద్, తాతినేని శ్రీరామ్, ముత్యాల సురేష్, యాసీన్, కోటి, వాసు బాబు, మురళి, వెంకట్రావు, కోటేశ్వరరావు, చంద్రశేఖర్, బ్రహ్మయ్య, ఘన, రాజేష్ పాల్గొన్నారు.

9న నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక ఈనెల 9వ తేదీన చీరాలలో జరుగుతుందని దీనిని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు షేక్ మీరావలి తెలిపారు. చీరాలలోని ఎన్జీవో భవనంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక జరుగుతుందని, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, అటెండర్లు, సానిటరీ మేస్త్రీలు, గ్రామపంచాయతీ సిబ్బంది హాజరై నూతన కార్యవర్గం ఎంపికను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

ఏకేయూ వైస్ ఛాన్సలర్ డివిఆర్ మూర్తి

యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్సలర్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అభిప్రాయపడ్డారు. గురువారం ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన కాలానికి అనుగుణంగా యువత తమ మేధో సంపత్తితో భారతావనిని ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటీలో జరిగే యూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనదలచిన యువత ముందుగా మై భారత్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిమిషం కాలం నిడివి కలిగిన "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ " అనే అంశం పైన వీడియో తీసి మార్చి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటల లోపు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్, సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈత ముక్కల, జాస్మిన్ పాల్గొన్నారు.

పొగాకు బోర్డు ఈడీకి ఘన సన్మానం

అద్దంకి శ్రీధర్ బాబుని సన్మానిస్తున్న రైతులు

ప్రజాశక్తి-టంగుటూరు

గత 7 సంవత్సరాలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పొగాకు బోర్డులో వివిధ హోదాలలో పనిచేసి బదిలీ అవుతున్న సందర్భంగా టంగుటూరు పొగాకు బోర్డు ఆవరణలో పొగాకు బోర్డు సిబ్బంది పొగాకు రైతుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. పొగాకు వేలం నిర్వ నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు రావు పుష్పగుచ్చం ఇచ్చి మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, ప్రొడక్షన్ మేనేజర్ వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కే.వి. రామాంజనేయులు, టంగుటూరు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు, పొగాకు బోర్డు సిబ్బంది రైతు సంఘం అధ్యక్షుడు పోతుల నరసింహారావు, రైతు నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మక్కెన వెంకట్రావు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

కులవృత్తి సంఘాలతో సమావేశం

ప్రజాశక్తి-కొండపి

ఆదరణ-3 క్రింద కుల వృత్తిదారులకు అవసరమైన పనిముట్లను వారికి కావాల్సిన వాటి గురించి సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కుల వృత్తి సంఘాలతో, ప్రజాప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఆదరణ-3 క్రింద కూడా కుల వృత్తిదారులకు అవసరమైన పనిముట్ల ఇవ్వడానికి వారికి ఏమి అవసరమో వాటిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. మంచి కంపెనీల ఏజన్సీల ద్వారా వృత్తిదారులకు ఏ పనిముట్లు అసరమో వాటిపై చర్చించడం జరిగిందన్నారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని మర్లపాడులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నాచురల్ ఫామింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ వై.వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాన పంట అయిన తదుపరి పొలాన్ని ఖాళీగా ఉంచకుండా వీలైన రకాల విత్తనాలను వేయటం వలన భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. పిఎండిఎస్ ఉపయోగాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్లపాడు రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులకు నాయకుల ఆశీర్వాదం

వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరు గ్రామానికి చెందిన ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కందుల రవి-పద్మల కుమారుడు సుధీర్-రవళిల వివాహ కార్యక్రమం గురువారం మంగమూరులో వారి స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి పలువురు హాజరై నూతన వధూవరులు సుధీర్ రవళిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య, జాలా అంజయ్య, పెంట్యాల హనుమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవీ కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జీ రమేష్, జీ శ్రీనివాసులు, మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లా రావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, మండల కార్యదర్శి నెరుసుల మాలతి, సిపిఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, మండల నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, సీనియర్ పాత్రికేయులు ఏ సువర్ణ రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, ఎల్ఐసి మార్కాపురం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ డి చెన్నయ్య, పొదిలి బ్రాంచ్ మేనేజర్ వి గోపాల్, ఇంకొల్లు బ్రాంచ్ మేనేజర్ జే వెంకటస్వామి, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పారా శ్రీనివాసరావు, డెవలప్మెంట్ ఆఫీసర్లు కే మాల్యాద్రి, సుబ్రహ్మణ్యం, పి చిరంజీవి, పలువురు ఏజెంట్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

యజ్ఞా శాస్త్రికి 'తానా' ఆహ్వానం

యజ్ఞా శాస్త్రి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలుకు చెందిన కవి, రచయిత దుగ్గెనపల్లి యజ్ఞా శాస్త్రికి తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సాహిత్య విభాగం 'సాహితి ఆహ్వానం' పంపింది. తానా మాజీ అధ్య క్షులు, 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర గురువారం యజ్ఞాశాస్త్రికి ఈ ఆహ్వానం పంపించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో మార్చి 30న నిర్వహిస్తున్న 78వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశంలో రైతన్నా మానవజాతి మునుగడకు మూలాధారం నీవేనన్నా' అనే అంశంపై కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు యజ్ఞా శాస్త్రిని ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు. కనిగిరి మండలం ఎర్రఓబన్నపల్లె గ్రామంలో రాజు, సంతోషమ్మలకు జన్మించిన యజ్ఞాశాస్త్రి ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈయనకు పలు కథలు, నవలలు, కవితలు, అభ్యుదయ కవితా సంపుటాలు రాసిన అనుభవం ఉంది. సాహితీ రంగంలో అనుభవం ఉన్న ఆయన రాసిన పలు కవితలు, కథనాలు తెలుగు దినపత్రికల్లో ప్రచురితమయ్యాయి.

ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఇన్‌స్పైర్ అవార్డులకు శింగరాయకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పద్మజ తెలిపారు. గురువారం ఎంపికైన విద్యార్థినిలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కో విద్యార్థికి అవార్డు కింద పదివేల రూపాయలు ప్రాజెక్ట్ తయారీకి మంజూరు చేస్తారన్నారు. ఏడో తరగతి చదువుతున్న మోటుపల్లి అఖిలాండేశ్వరి, ఎనిమిదవ తరగతి చదువుతున్న అద్దంకి వర్షిని ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో ప్రదర్శించవలసి ఉంటుందన్నారు. గైడ్ టీచర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యూ.శ్రీనివాసరావును, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పద్మజ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఐ

వృద్ధురాలికి ఎస్ఐ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన వృద్దురాలు వేము వెంకాయమ్మకు కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వెంకాయమ్మకు కాలు విరిగి మంచంలో ఉంది. ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య సమస్యలతో వెంకాయమ్మ భర్త మూడో తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్యయ్నతం చేయగా రిమ్స్‌లో చికిత్స పొందుతూ 5వ తేదీ మృతి చెందాడు. మృతుని భార్య అయిన వెంకాయమ్మ దీన స్థితిని స్థానికులు ఎస్ఐకు తెలియజేయడంతో ఎస్ఐ వేముల సుధాకర్ రూ.10 వేల నగదును అందజేశారు.

దరఖాస్తులకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులకు గడువును మార్చి 13 వరకు పొడిగించినట్లు మండల విద్యాశాఖ అధికారి కే.సురేఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 13వ తేదీ వరకు పొడిగించినట్లు ఆమె తెలిపారు.

నిశ్చితార్థ వేడుకల్లో జెడ్పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

'బాదం' నిశ్చితార్థ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బాదం వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుని నిశ్చితార్థ తాంబూలం కార్యక్రమం ఒంగోలులోని లింగారెడ్డి కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నాయకులు ముప్వల పార్థసారథి, పులి కృష్ణారెడ్డి, కుందురు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న దర్శి సీఐ రామారావు

పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తాళ్ళూరు

జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పెండింగ్‌లోని కేసులను త్వరతగతిన పూర్తి చేయాలని సిఐ వై రామారావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. తిరుణాలలు, పండగల సందర్భంగా కోడిపందాలు, పేకాట వంటివి జరగకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్లు తప్పనిసరిగా పెట్టుకునే విధంగా నిబంధనలు పాటించి తనిఖీలు చేసి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

నాటు సారాతో నష్టాలు వివరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

నాటు సారా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

నాటు సారా తాగడం ఆరోగ్యానికి హానికరమైనదని, దాని నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్‌స్పెక్టర్ ఆర్ నరహరిరావు తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మైలిచర్ల గ్రామంలో నాటు సారా గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి నాటు సారా తాగడం వల్ల కలిగే దుష్పరిణామాలు గ్రామస్తులకు వివరించారు. నాటుసారా నిర్మూలనకు గ్రామ, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా నాటు సారాపై కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. తదనంతరం మార్పు రానట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాటు సారా తాగడం చాలా ప్రమాదకరమని తెలిపారు. నాటు సారాయి ఉత్పత్తి చేసినా, అమ్మినా సేవించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కనిగిరి ఎక్సైజ్‌శాఖ సిఐ విజయభాస్కరరావు, విఆర్ఓ ఓబుళపతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కేశవరావు, సిబ్బంది మైలుచర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో సిఐటియు శిక్షణా తరగతులు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రంగారావు

ప్రజాశక్తి-దర్శి

ఈనెల 8, 9తేదీల్లో జరుగుతున్న సిఐటియు ప్రకాశం జిల్లా శిక్షణా తరగతుల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగా రావు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం జరిగిన విలేఖరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు 4 అంశాలపై శిక్షణా తరగతులు జరుపుతున్నా మని తెలిపారు. మండల నాయకత్వం, కార్మిక రంగాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర నాయకులు హాజరై అంశాలను భోధిస్తారని తెలిపారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి 3వ సారి వచ్చిన తరువాత కార్మిక హక్కులపై దాడి పెరిగిందని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 కోడ్ బిల్లులు అమలు చేయడానికి ప్రయత్నం చేయడంతో దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, శ్రామికులందరిని ఐక్యం చేసి సిఐటియు జాతీయ సమ్మెలు చేయడం వలన తత్కాలికంగా వెనక్కు తగ్గుతుందని అన్నారు. ఏరోజైన దొంగ చాటుగా అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అమలులోకి వస్తే కార్మికులు సమ్మె హక్కు కోల్పోతారని అన్నారు. సంఘాలు స్థాపించుకోలేమని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రవేటికరణ అమలు చేస్తూ దేశ సంపద లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ శిక్షణా తరగతులలో కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు, ప్రవేటికరణ, సరళీకరణ, ప్రపంచీకరణ, కార్మికులు, ఉద్యోగులపై ప్రభావం, మతం, మత ఉన్మాధం, మత సామరస్యం తదితర అంశాలను వివరిస్తారని తెలిపారు. ఈ క్లాసులను జయప్రధం చేయాలని అన్ని రంగాల కార్మికులను కోరారు. సమావేశంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ కాలేభాషా, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి నివారణకు చర్యలు

త్రాగునీటి సమస్యపై వివరాలు సేకరిస్తున్న సెంట్రల్ కమిటీ బృందం

ప్రజాశక్తి-సిఎస్.పురం

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టేందుకు వివరాలు సేకరిస్తున్నట్లు కేంద్ర కమిటీ సభ్యులు ప్రవీణ్ తెలిపారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా సెంట్రల్ కమిటీ బృందం గురువారం సిఎస్ పురంలో పర్యటించారు. త్రాగునీటి ఎద్దడిపై నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. త్రాగునీటి కోసం నదీ జలాల వినియోగం గురించి, బావులు బోర్లు, స్టోరేజ్ ట్యాంకులు, వాగులు తదితర వాటిని పరిశీలించినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య గురించి, ఫ్లోరైడ్ గురించి, కిడ్నీ బాధితులు, ఫ్లోరైడ్ బాధితుల గురించి కమిటీ బృందం స్థానికుల నుండి వివరాలు సేకరించినట్లు తెలిపారు. త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలో రెండు బృందాలుగా ఏర్పడి నివేదిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైతే త్రాగునీటి సమస్య ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. పర్యటనలో సెంట్రల్ కమిటీ సభ్యులు సంతోష్, రామకృష్ణ, ఆర్‌డబ్లుఎస్ డిఇఇ విశ్వనాథరెడ్డి, సిఎస్.పురం, పామూరు ఏఇలు మోహన్‌రావు, రమేష్, సిఎస్.పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, నాగిశెట్టి చినమాల కొండయ్య, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్య సెంట్రల్ బృందానికి వివరిస్తున్న మహిళలు

కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి - దర్శి, కురిచేడు

కురిచేడు మండల అధ్యక్షులు షేక్ మీరావాలి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆమోదంతో మండల, పట్టణ అధ్యక్షుల నియామక వివరాలను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. దర్శి పట్టణ అధ్యక్షులు సిరిమల్లె పౌలేష్, దర్శి రూరల్ అధ్యక్షులు కరిపిరెడ్డి శ్రీరామిరెడ్డి, ముండ్లమూరు మండల అధ్యక్షులు మారం కోటిరెడ్డి, తాళ్లూరు మండల అధ్యక్షులు కూకట్ల వీరబ్రహ్మం, దొనకొండ మండల అధ్యక్షులు రామిరెడ్డి శివారెడ్డి, కురిచేడు మండల అధ్యక్షులు షేక్ చిన్న మేరావాలిని నియమించినట్లు దర్శి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. నూతనంగా నియమింపబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

భవిత కేంద్రం పరిశీలిస్తున్న ఎంఇఒ ఆర్ శ్రీనివాసులు

భవిత కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - పిసిపల్లి

స్థానిక భవిత కేంద్రాన్ని ఎంఈఓ ఆర్ శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఫిజియోథెరపీని గమనించారు. గోపవరపువారిపల్లిలోని భవిత కేంద్రంలో జరుగుతున్న ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని ఎంఇఓ ఆర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. భవిత కేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐఇడి ఉపాధ్యా యులు పి నాగేశ్వరరావు, జి శేషిక, డబ్బుగొట్టు సుబ్బరాయుడు, పిల్లల తల్లిదండ్రులు, గురువరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీపీ జి సుధారాణిని సన్మానిస్తున్న సిడిపిఓ, ఎంఇఓ

మహిళా మణులకు సత్కారం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని ఐదు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగులను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశం హాల్లో గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ గోర్లపాటి సుధారాణి, ఎంఇఓ బి రమాదేవి, సిడిపిఓ సిహెచ్ భారతి, కెవికె శాస్త్రవేత్త మానస, జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్ష్మీరాజ్యం, పద్మావతి, విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అనురాధ, సుభాషిణి, సునీతను ఘనంగా సత్కరించారు. వీరితో పాటుగా ఆర్థిక సాధికారత సాధించిన వై నిర్మలను సన్మానించారు. కార్యక్రమానికి ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఎంఇఓ కె రఘురామయ్య, సార్డ్స్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

తురకపాలెంలో మాట్లాడుతున్న ఎఒ బి ప్రసాద్‌రావు

రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్ళూరు

రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంప్‌లు, శిబిరాలు నిర్వహించి రైతులు అందుబాటులో ఉన్న సమయంలో నమోదు చేయడం జరుగుతుందని ఎఒ బి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని తురకపాలెంలో నిర్వహించిన క్యాంప్‌లో రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పొందుటకు పొలం కలిగిన ప్రతి రైతు నమోదు కావాలని తెలిపారు. చిన్నసన్న కారు రైతులు నమోదు చేసుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ ఎటిఎం కె రామిరెడ్డి పాల్గొన్నారు.

సిలిండర్ లీకై వచ్చిన మంటలతో దగ్ధమైన వస్తువులు

గ్యాస్ సిలిండర్ లీకై అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - దొనకొండ

గ్యాస్ సిలిండర్ లీకై వచ్చిన మంటలతో వివిధ రకాల వస్తువులు దగ్ధమైన సంఘటన మండలంలోని కొచ్చెర్లకోట పంచాయితీలోని సిద్దాయిపాలెం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామంకు చెందిన నాగరాజు అనే వ్యక్తి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన బడ్డీబంక్ ఏర్పాటు చేసుకొని నిత్యావసర వస్తువులతో పాటు బజ్జీలు, బొండాలు, గారెలు అమ్ముతుంటాడు. గారెలకు చట్నీ చేసే క్రమంలో సిలిండర్ లీకై ఒక్కసారిగా మంటలు రావటంతో అక్కడ ఉన్న ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. అప్రమత్తమైన పలువురు మంటలు ఎగిసిపడకుండా మట్టి, నీళ్లు పోసి ఆర్పారు. ఈ ప్రమాదంలో నిత్యావసర వస్తువులతో పాటు కరెంట్ పైప్‌లైన్, మీటరు తదితర వస్తువులు దగ్ధమై దాదాపు రూ.25వేలు నష్టం జరిగినట్లు సమాచారం. అనుకోని ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయ ప్రమాదం లేకపోవటంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు

ప్రజాశక్తి- అద్దంకి

అధికారులు సమన్వయంతో పనిచేసి సింగరకొండ తిరునాళ్లను విజయంగా నిర్వహించాలని చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈనెల 14న సింగరకొండ తిరునాళ్ల సందర్భంగా ఆలయ ఇఒ మదమంచి తిమ్మనాయుడు అధ్యక్షతన అధికారుల కో – ఆర్డినేషన్ సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయం కషి చేసి తిరునాళ్లను విజయవంతం చేయాలన్నారు. తిరుణాళ్ళకు ఉమ్మడి ప్రకాశం,గుంటూరు,నెల్లూరు, కష్ణా జిల్లాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తుల హాజరవుతారని తెలిపారు. విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా వేసవి దృష్ట్యా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్పందించి వైద్య సేవలు అందించాలన్నారు. తిరునాళ్ళలో మద్యం అమ్మకాలు ను నిషేధించి,ప్రత్యేక సిబ్బంది పర్యవేక్షణలో నిఘా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచనలు చేశారు.పారిశుధ్యం పై దష్టి సారించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచనలు చేశారు.చీరాల డిఎస్‌పి మోయిన్ మాట్లాడుతూ సింగరకొండ తిరునాళ్ళ సందర్భంగా ఒంగోలు నుంచి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. సింగరకొండ తిరునాళ్ళ కు వచ్చే భక్తులు పోలీస్ నిబంధనలు, సూచనలు పాటిస్తూ క్యూ లైన్ లో వెళ్లి స్వామి వారిని దర్శించు కోవాలని తెలిపారు. కో ఆర్డినేషన్ సమన్వయ సమావేశంలో తహశీల్దారు, ఎంపిడిఒ శ్రీ చరణ్,బి సింగయ్య,విద్యుత్ ఇఇ ఎన్ మస్తాన్‌రావు,సిఐ ఎ.సుబ్బరాజు, ఆబ్కారీ శాఖ సిఐ, అగ్నిమాపక కేంద్రం అధికారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయకుడు

అన్నంబొట్లవారిపాలెం మాజీ సర్పంచి సింగయ్య మృతి

ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని అన్నంబొట్లవారిపాలెం మాజీ సర్పంచి చెన్నుపాటి సింగయ్య (87) వయోభారంతో బుధ వారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. సింగయ్యకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. శింగయ్య మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలన్ని ఒకే ప్రాంగణంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోర్టులకు వెళ్ళి సఫలీకతులయ్యారు. టిడిపి మండల అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాట యోధుడిగా గుర్తింపు పొందారు. సింగయ్య మృతదేహానికి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

శింగయ్య (ఫైల్)

శివారెడ్డిని అభినంది స్తున్న మంత్రి వరప్రసాద్ రెడ్డి

శివారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

అంతర్జాతీయ ఖోఖో బెస్ట్ అటాకర్ శివారెడ్డిని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వరప్రసాద్ రెడ్డి అభినందించారు. గత జనవరిలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ప్రపంచ స్థాయి ఖోఖో పోటీలలో ఇండియా జట్టులో పాల్గొని బెస్ట్ అటాకర్‌గా శివారెడ్డి నిలిచాడు. శివారెడ్డి పంగులూరు లోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ పొందాడు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శివారెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి శివారెడ్డిని అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడలో ప్రతిభ కనపరిచిన శివారెడ్డికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని అకాడమీ నిర్వాహకులు, ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి మంత్రిని కోరారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ప్రాధాన్యతనిస్తుందని, క్రీడాకారులకు ప్రభుత్వం పక్షాన తోడ్పాటు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సీతారామిరెడ్డి తెలిపారు.

మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- మార్టూరు రూరల్

మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని సుగాలి తండా ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్టూరు తాండా అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త రాజేశ్వరి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కె. ఎలీసమ్మ, అంగన్‌వాడీలు నాగ పుష్పరాణి, శైలజ పాల్గొన్నారు. అదేవిధంగా మార్టూరు ద్రోణాదుల సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్ వైజర్లు శిరీష, పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు, మహిళలు పాల్గొన్నారు.

పర్చూరు : తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల లింగ వివక్షత చూపరాదని నూతలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి కె.రాణి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ మహిళలు ఎందులోనూ తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లో రాణిస్తు న్నారన్నారు. వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ .కార్యక్రమంలో ఎఎన్ఎం జయసువార్త, సూపర్‌వైజర్ ఎం .అన్నపూర్ణ , మహిళా పోలీసులు సరిత, అంజలి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

యద్దనపూడి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన యద్దనపూడిలో చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం ఉల్లాస్ అనే కార్యక్రమం ద్వారా మహిళలకు అక్షరాస్యతను నేర్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళా అక్షరాస్యత శాతాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌కె. జ్యోతి, అంగన్‌వాడీలు హేమలత, విజయ లక్ష్మి, మేరీ, దేవరాణి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుమలేశ్వరరావు

చీరాల : మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిబాబు మాట్లాడుతు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు, మహిళలు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంచుకుని, తమ హక్కులను గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, వాటి విధులు, కార్యకలాపాలు, సిబ్బంది విధుల గురించి వివరించారు. హెల్ప్‌లైన్ నెంబర్లను ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.

చెరుకుపల్లి : మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చెరుకుపల్లి పోలీసు స్టేషన్‌లో గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఓఫెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనీల్ కుమార్ పోలీస్‌స్టేషన్ నిర్వహణ, విధి విధానాలు, సబ్ ఇన్‌స్పెక్టర్ విధుల గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ విధులు, రైటర్ విధులు, లాకప్, పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కంప్యూటర్ రూమ్, ఉమెన్ హెల్ప్ డెస్క్, గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి,ఎస్‌టిలకు ప్రాధాన్యత : కనపర్తి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ఎస్‌సి,ఎస్‌టిల సంక్షేమ పథకాలకు రాష్ట్ర బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించటం అభినందనీయమని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరావు తెలిపారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని ఎస్‌సి,ఎస్‌టిల అభివద్ధికి రూ.20.281 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీపీ మైనార్టీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ ,ఎస్టీలకు, మైనార్టీలకు, బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నటు తెలిపారు. దేవిధంగా 2025, 26వ ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి భారీ నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించిన తల్లికి వందనం పథకం కింద బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 9,407 కోట్లు కేటాయించిందన్నారు.

నేడు మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ డి. సుధ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు, మండల స్థాయి అధికారులు, రాజకీయ పార్టీ నాయకులను ఆహ్వానించి నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయి మహిళా ఉద్యోగులను సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళా ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సభ్యత్వ కార్డులు అందజేత

ప్రజాశక్తి- యద్దనపూడి

యద్దనపూడిలోని టిడిపి కార్యాలయంలో గతంలో సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి టిడిపి సభ్యత్వ కార్డులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రంగయ్య చౌదరి, నాయకులు కనపర్తి నాగేశ్వరరావు, రావిపాటి సీతయ్య , కోయ సతీష్, వి. వీరయ్య,శంకరరావు, సుధీర్, తారక, కొరిటేల వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'జనసేన' ఆత్మీయ సమావేశం

పజాశక్తి - బాపట్ల

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ ఈనెల 14న పిఠాపురంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోజనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు బాపట్ల నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో బాపట్ల పార్లమెంట్ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు , నాయకులు రాయిపాటి అరుణ, గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల, కర్లపాలెం , పిట్టలవానిపాలెం మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న పశు వైద్యులు

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ సేవా పథకంలో భాగంగా బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు రోజులుగా గుంటూరు జిల్లా కాకుమాను మండలం రేటూరులో పశు వైద్యశిబిరాలు నిర్వహించారు. రేటూరు పశువుల ఆసుపత్రిలో రేటూరు, అప్పాపురం గ్రామాలకు చెందిన 22 మంది రైతులకు చెందిన పశువులు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అప్పాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరుగు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డిడి.స్మిత్, పశు వైద్యాధికారులు శేఖర్, శైలజ, సౌమ్య ,కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డి. విజయ్ కుమార్, కె.లావణ్య, పీడీ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగంలోనే..

మెడికల్ కళాశాల నిర్వహించాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతం మెరుగైన వైద్యానికి అందని ద్రాక్షలాంటిదని, ఇలాంటి ప్రాంతంలో మెడికల్ కళాశాల ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య ప్రభుత్వానికి గురువారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మార్కాపురం సమీపంలోని ప్రభుత్వ రంగంలో నిర్మితమవుతున్న మెడికల్ కళాశాల పనులను ప్రభుత్వం నిలిపివేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిన 10 మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌ల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, వైద్యరంగం నుంచి ప్రభుత్వం తప్పుకోవడం తగదన్నారు.

మార్కాపురంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మంజూరైన మెడికల్ కళాశాల 50 శాతానికి పైగా నిర్మాణ పనులు పూర్తయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పేరుతో అర్థాంతరంగా నిలిపివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వైద్యశాలలో పెద్ద సంఖ్యలో డాక్టర్ల నియామకం జరిగి, వైద్య సేవలను అందిస్తున్న తరుణంలో వందలాది మంది రోజువారి వైద్య సేవలు పొందుతున్న తరుణంలో ప్రభుత్వం అర్థాంతరంగా మెడికల్ కళాశాలను నిలిపివేయడం, ప్రస్తుతం రోగులు తీవ్రమైన అయోమయంలో ఉన్నారన్నారు. మార్కాపురం సర్వజన వైద్యశాలకు రోగుల రావడం మానేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించినట్లుగా పిపిపి పేరుతో కాకుండా ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్వహించాలని, అప్పుడు మాత్రమే ప్రజలకు వైద్య పరంగా న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రజలపై యూజర్ ఛార్జీలు, అదనపు భారాలు పడతాయని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా కేంద్రమైన మార్కాపురంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాల నిర్మించడం అవసరమని ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణదారుల నుంచి

లేబర్ సెస్ వసూలు చేయాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ, ప్రైవేటు భవన నిర్మాణదారుల నుండి ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కార్మికుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ప్రకారం 1 శాతం లేబర్ సెస్ వసూలు చేయాలన్నారు. వసూలు చేయబడిన సెస్‌ను కార్మిక శాఖకు చలానా రూపంలో అందజేయాలన్నారు. సెస్ వసూలు చేసినా కార్మిక శాఖకు అందటం లేదని తెలిపారు. 2014 జూన్ 2 నుంచి మంజూరు చేయబడిన పనులకు సంబంధించి.. నివేదిక తయారు చేసి కార్మిక శాఖకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్మిక సెస్‌ను రూ.10 లక్షలకు మించి నిర్మించే ప్రైవేట్ భవనాలకు, ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనానికి అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనులను మంజూరు చేసినప్పుడు వాటిని కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పంచాయతీలలో భవన నిర్మాణాలకు సెస్ వసూలు చేయడం లేదని వాటిని జిల్లా పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ చట్టం భవన నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. కాంట్రాక్టర్లకు నగదు చెల్లిం చేటప్పుడు ఒక శాతం సెస్ జమ చేసుకొని.. మిగిలిన మొత్తం చెల్లించాలన్నారు. ఎవరూ కూడా ఈ చట్టాన్ని విస్మరించకుండా 100 శాతం వసూలుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల పేర్లను ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఎడి మైన్స్ రాజేష్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం 'సెల్ఫ్ డిఫెన్స్'

ఎస్‌పి దామోదర్

మాట్లాడుతున్న ఎస్‌పి ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళలకు రక్షణ కవచంగా సెల్ఫ్ డిఫెన్స్ నిలుస్తుందని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పేస్, రైజ్, క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలోని సుమారు 600 విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7 వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు/కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారిపై దాడి జరిగే సమయంలో తమను తాము రక్షించుకోవడం అవసరమన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ కేవలం శారీరక శక్తి మాత్రమే కాదని, అనుకూల, ప్రతికూల సమయాల్లో ఎవరైనా దాడికి పాల్పడితే ప్రతిస్పందించే సామర్థ్యాన్ని పెంచుకోవడమన్నారు. సెల్ఫ్ డిఫెన్స్‌తో మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, శారీరకంగా, మానసికంగా బలంగా చేస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకొని జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకమైన మహిళా సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఆ కేంద్రంలో మహిళ హెడ్ కానిస్టేబుల్/కానిస్టేబుల్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కరాటే ద్వారా తమను తాము రక్షించుకోవడం కోసం డిపిఒ పోలీస్ కరాటే కోచ్ నల్లూరి మోహన్, సుబ్రహ్మణ్యం ద్వారా 10 టెక్నిక్స్ తెలియజేశారు. తైక్వాండోలో యస్ కె అబ్దుల్ సలాం మాస్టర్, వారి విద్యార్థులు చక్కని డెమో ప్రదర్శించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ హెల్ప్ లైన్: 100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, మహిళా పియస్ సిఐ సుధాకర్, ట్రాఫిక్ సిఐ వై. పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'జయహో మహిళ' ప్రత్యేక గీతం ఆవిష్కరణ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'జయహో మహిళా' ప్రత్యేక గీతాన్ని గురువారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆవిష్కరించారు. జయహో మహిళ పాట చాలా అద్భుతంగా ఉందని ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు, ఎడిటర్ షాన్ లను జిల్లా ఎస్‌పి ప్రశంసి ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పాటను మహిళలకు అంకితం చేస్తున్నామన్నారు.

కల్లు గీత కార్మికులకు 12 షాపుల కేటాయింపు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం చొప్పున బాపట్ల జిల్లాకు 12 మద్యం షాపులు మంజూరయ్యాయి. ఈ షాపుల ఏర్పాటు కోసం గత నెలలోనే దరఖాస్తులు స్వీకరించగా ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ కారణంగా కేటాయింపులు జరగలేదు. ఎన్నికల కోడ్ తొలగించిన నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి దేవదత్తు సమక్షంలో లాటరీ పద్ధతిలో 12 మద్యం షాపులను గీత కులాల వారికి కేటాయించడం జరిగింది. ఇలా గీత కులాల వారి నుంచి మద్యం షాపుల కోసం 159 ధరఖాస్తులు రాగా దీని ద్వారా ప్రభుత్వానికి రూ 3.18 కోట్ల ఆదాయం, జిల్లాలో 12 మద్యం షాపుల కేటాయింపులతో మొదటి దఫా లైసెన్స్ ఫీజు ద్వారా రూ.60 లక్షల ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి.దేవదత్తు తెలిపారు.

ముగిసిన ఆటల పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆటల పోటీల్లో మహిళా ఉద్యోగులు

ఎపి ఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్‌జిఒ హోంలో జరిగిన ఆటలపోటీలలో జిల్లా నలుమూలల నుంచి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాటల పోటీలు, స్కిప్పింగ్, పాత రిమ్స్‌లో టెన్నీకాయిట్, మ్యూజికల్ చైర్స్ ఫైనల్స్ నిర్వహించారు. పాటల పోటీలను జిల్లా మహిళా విభాగం ఛైర్‌పర్సన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, జిల్లా కోఛైర్‌పర్సన్ భారతి, ఒంగోలు ఛైర్‌పర్సన్ జ్యోతి, ఎస్‌డి షమ్మీ, సునీలా కుమారి నిర్వాహకులుగా వ్యవహరించారు. స్కిప్పింగ్ పోటీలకు మహిళా విభాగం నాయకులు ఐ.అరుణ ప్రణతి, ఎస్.గాలెమ్మ కె.రాజేశ్వరి నిర్వాహకులుగా వ్యవహరించారు. శుక్రవారం జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ పాల్గొంటారని జిల్లా మహిళా విభాగం ఛైర్మెన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్.శిరీష తెలియజేశారు. ఎపి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఆర్‌సిహెచ్ కష్ణా రెడ్డి పర్యవేక్షించారు.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఉత్పత్తులను మరింతగా పెంచాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వార్షిక ప్రణాళికపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగం లేకుండా పంటలు సాగు చేయాలని అన్నారు. సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తేనే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించగలమన్నారు. హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల కొరతను పూర్తిగా అధిగమించడం సంతోషదాయకమన్నారు. తదనంతరం ఎరువులు, పురుగు మందులు వాడకం పెరగడం, నూతన వంగడాలతో ఉత్పత్తుల దిగబడి పెంచినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం, రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగంతో క్యాన్సర్ వంటి రోగాలకు ప్రజలు గురవుతున్నారని వివరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే సంప్రదాయ వ్యవసాయానికి అనుకూలంగా రైతులు నడుం బిగించాల్సి ఉందని స్పష్టం చేశారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ నెల 30లోగా ఖరీఫ్ వంటల సాగుపై గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పంట చేతికి వచ్చిన తదుపరి రైతులకు మంచి ధర లభించేలా మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామకష్ణ, సేంద్రియ వ్యవసాయం ఏపీ సీఎన్ఎఫ్ డిపిఎం వాణిశ్రీ, మోహన్ కుమార్, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, డ్వామా పిడి విజయలక్ష్మి, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటమురళి